చోరీ కేసుల్లో పలువురి అరెస్టు

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలోని నాలుగు పోలీస్ స్టేషన్ల (కాకినాడ 1 టౌన్, ఇంద్రపాలెం, పిఠాపురం టౌన్ మరియు తుని టౌన్ పోలీస్) పరిధిలో 27 చోరీ కేసుల్లో 15 మంది నిందితులను అరెస్టు చేసి సుమారు 32,53,000 రూపాయల విలువ గల 237 గ్రాముల బంగారు ఆభరణాలు, 321 గ్రాముల వెండి ఆభరణాలు, 32 సెల్ ఫోన్లు, రూ.4,77,500 నగదు,22 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాకినాడ జిల్లా ఎస్‌పి ఎం.రవీంద్రనాథ్ బాబు ఆదేశాలపై, కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) పి శ్రీనివాస్ నేతృత్వంలో, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్‌ఐలు , సిబ్బంది నేరస్తుల కదలికలపై నిఘా పెట్టారు. దీనిలో భాగంగా నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

లింగ వివక్షతను విడనాడాలి

విశాలాంధ్ర - కాట్రేనికోన : సమాజంలో లింగ వివక్షత వలన అనేక సమస్యలతో పాటు ప్రత్యేకంగా మహిళలు వివక్షతకు గురవుతున్నారని, ప్రతి ఒక్కరు ఈ వివక్షతను విడనాడాలని మమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. లింగ వివక్షతకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించటం కోసం జాతీయ స్థాయిలో డిసెంబరు 25 నుండి నవంబర్ 23 వరకు చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, సెర్ప్ రూపొందించిన 7 గోడ పత్రికలను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. గడప గడపకు కార్యక్రమంలో భాగంగా పల్లంకుర్రులో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాట్రేనికోన జడ్పీటీసీ నేల కిషోర్, హితకారిణి చైర్మన్ కె ముని కుమారి, స్థానిక సర్పంచ్ నాతి అలివేణి, మండల ఆర్‌బికె చైర్మన్ నాతి సత్యనారాయణ, పరిశ్రమల రాష్ట్ర డైరెక్టర్ నల్లా బేబీ జానకి, ఇరిగేషన్ ఛైర్మన్ ఏడిద చక్రపాణి రావు, ఏడిద సుబ్బారావు, ఎస్సై శ్రీనివాస్, వెలుగు ఏపీఎం ఎం వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

నేడే గోకవరం మండల సమావేశం

విశాలాంధ్ర - గోకవరం : ఈ నెల 30వ తేదీన గోకవరం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఇన్‌చార్జి ఎంపీడీవో కెవివిఎస్ఎస్ మూర్తి మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత, జగ్గంపేట అసెంబ్లీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు, ఎమ్మెల్సీ సభ్యులు ఎల్లా వెంకటేశ్వరరావు, షేక్ సరాబ్ జి, గోకవరం జెడ్పీటీసీ సభ్యులు దాసరి శ్రీరంగ రమేష్ పాల్గొంటున్నట్లు ఎండిఓ తెలిపారు. గోకవరం మండలంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సర్వ సభ్య సమావేశంలో చర్చించనున్నట్లు ఎండిఓ తెలిపారు.

ఆదిత్యలో ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ బ్రీఫింగ్ సెషన్స్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలోని అన్ని బ్రాంచిలకు సంబంధించిన మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సర ఇంజనీరింగ్ విద్యార్థులకు రెండు రోజులపాటు "స్ప్రింగ్ బోర్డ్ ప్లాట్ ఫారం" అనే అంశం పరి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి తెలియజేసారు. దీనిలో భాగంగా డిజిటల్, లైఫ్ స్కిల్స్‌లో పలు రకాల కోర్సులను ప్రారంభ విద్య నుండి ఉపాధి వరకు ఎలా ఆన్లైన్‌లో రిజిస్ట్రేషన్ అయి సర్టిఫికేషన్ కోర్సులు చేయవచ్చు అనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కొర్ల స్వరూప, దుర్గా ప్రసాద్, వీర ప్రసాద్‌లు నేతృత్వం వహించారు. ఇన్ఫోసిస్ సంస్థ నుండి రిసోర్స్ పర్సన్ కుమారస్వామి, సీనియర్ అనలిస్ట్ గిరిజ, సీనియర్ ప్రిన్సిపాల్ కన్సల్టెంట్ కె. సత్యనారాయణ, స్ప్రింగ్ బోర్డ్ కోర్సుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, డీన్ డాక్టర్ ఎస్, రమాశ్రీ, విభాగాధిపతి డాక్టర్ ఎ. వానతి, ప్రో సుధారాణి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లంకుర్రులో గడపగడపకు మన ప్రభుత్వం .

విశాలాంధ్ర - కాట్రేనికోన : మండలంలోని పల్లంకురు గ్రామ పంచాయతీ పరిధిలో సచివాలయం 2 పరిధిలో రెండవ రోజు మంగళవారం మధ్యాహ్నం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడేళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ఎమ్మెల్యే ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించారు. తమకు ప్రభుత్వ పక్కా గృహాలు మంజూరు చేయాలని, గతంలో నిర్మించుకున్న అసంపూర్తి భవనాలకు గృహ బిల్లు బకాయిలు వెంటనే చెల్లించి ఆదుకోవాలని పలువురు పేద కుటుంబాలు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి నడింపల్లి సూర్యనారాయణ రాజు, మండల ఆర్‌బికే చైర్మన్ నాతి సత్యనారాయణ, సర్పంచ్ నాతి అలివేలు, జెడ్పీటీసీ నేల కిషోర్ కుమార్, కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బాలికల ఎంపిక

విశాలాంధ్ర - దేవరపల్లి : 42వ రాష్ట్రస్థాయి జూనియర్ ఖో ఖో పోటీలు డిసెంబర్ 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు కర్నూలు జిల్లా ఆత్మకూరులో జరిగే పోటీలకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండి బాల బాలికలను ఎంపిక చేసినట్లు రామన్నపాలెం హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు, పిడి, పేరం రవీంద్ర తెలిపారు. యర్నగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్లో 50 మంది పాల్గొనగా వారిలో 20 మంది బాలురు, 20 మంది బాలికలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్నగూడెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని కె. వాసవి, జిల్లా ఖో ఖో సంఘం అధ్యక్షులు సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి ఎస్ వి రంగారావు, స్థానిక హై స్కూల్ పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలి

విశాలాంధ్ర- కొవ్వూరు : కొవ్వూరులోని 5వ వార్డు లో గల శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయాన్ని హోంమంత్రి తానేటి వనిత దర్శించారు. సుబ్రహ్మణ్య షష్ఠి సంద ర్భంగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో హోంమంత్రి పాల్గొ న్నారు. దేవుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సంతోషంగా, ఆనందంగా ఉండాలని హోంమంత్రి తానేటి వనిత పేర్కొన్నారు.

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నూతనంగా ప్రారంభిస్తున్న ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమ వాల్ పోస్టర్‌ను అమలాపురం మాజీ ఎమ్మెల్యే, అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ముఖ్య అతిథిగా హాజరై వారి స్వగృహంలో ఆవిష్కరిచారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు అందరూ బాధ్యతగా నిర్వహించాలన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

కాకినాడలో ధర్మాగ్రహ నిరాహారదీక్ష విజయవంతం

విశాలాంధ్ర - కాకినాడ : అగ్రిగోల్డ్ కంపెనీ బాధితులకు న్యాయం జరిగే వరకూ దశల వారి పోరాటాలు నిర్వహించాలని, దానికి సీపీఐ ఎప్పుడు అండగా ఉంటుందని సీపీఐ కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు. మంగళవారం స్థానిక కాకినాడ ధర్నా చౌక్ వద్ద అగ్రిగోల్డ్ కంపెనీ బాధితుల 30 గంటల దీక్ష దీక్షకు తాటిపాక మధు, జిల్లా కార్యదర్శి కె.బొడకొండ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ వెళ్లి సంఘీభావం ప్రకటించారు. అనంతరం మధు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా అగ్రిగోల్డ్ బాధితులు అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వ స్పందించడం లేదన్నారు. గత ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని చెప్పి పూర్తిగా న్యాయం చేయకపోవడం దారుణం అన్నారు. రాష్ట్రంలో ఇంకా మిగిలి ఉన్న పది ఇరవై వేల రూపాయల లోపు బాధితులందరికీ తక్షణం చెల్లింపులు చేపట్టాలన్నారు, అగ్రిగోల్డ్ సంస్థలో స్థలాలు పొలాలకున్న వారికి వారి ప్లాట్లను వ్యవసాయ భూములను స్వాధీన పరచాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే బాధితులకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు సువార్త పాల్, సంఘం అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బొమ్మిటి రాంబాబు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జి లోవరత్నం, కే చంద్రశేఖర్, కే భాగ్యరాజు, సుబ్రహ్మణ్యం, నాగరాజు, వీర్రాజు, కృష్ణ, ప్రసాద్, కామరాజు, మోహన్, ప్రసాద్, బాబి, లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో అండర్‌వాటర్ టన్నెల్ ఎక్స్‌పో

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక మెక్లారిన్ పాఠశాల మైదానంలో కాకినాడ అండర్‌వాటర్ టన్నెల్ అక్వేరియం ఎక్స్‌పోను బుధవారం ప్రారంభిస్తున్నట్టు నిర్వాహకుడు ఎం.రాజారెడ్డి తెలిపారు. ఈ ప్రదర్శనలో విదేశాలకు చెందిన చేపలను అందుబాటులో ఉంచడం జరిగిందని విలేకర్లకు తెలియచేశారు. ఈ వాటర్‌టన్నెల్‌లో సుమారు ఆరులక్షలు ఖరీదుచేసే అరపైమా, అలిగేటర్, స్టార్‌ఫిష్‌వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. షాపింగ్స్‌తోపాటు, థ్రిల్లింగ్‌రైడ్స్, స్నోవరల్డ్, ఫుడ్‌కోర్టు జోన్‌లు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. కాకినాడతో పాటు పరిసరప్రాంత ప్రజలు ఆక్వేరియం ఎక్స్‌పోను ఆదరించాలని కోరారు. ప్రతీరోజు సాయంత్రం 4గంటలనుంచి రాత్రి 9గంటల వరకు ఎక్స్‌పో కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో మాజీకార్పొరేటర్ రోకళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓట్లు మార్పులకు సంబంధించి బూత్ లెవెల్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లండి

విశాలాంధ్ర - ఆలమూరు : ఓట్లు మార్పులకు సంబంధించి బూత్ లెవెల్ అధికారులు దృష్టికి కన్వీనర్లు తీసుకు వెళ్లాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బండారు సంజీవ్ కోరారు. ఆలమూరు మండలం చొప్పెల్లలో మండల పార్టీ అధ్యక్షుడు మెర్ల గోపాలం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బండారు సంజీవ్ మాట్లాడుతూ క్లస్టర్ 10 పరిధిలో క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నేతలు 2023 ఓటర్ ముసాయిదాకు సంబంధించి చేరికలు, తొలగింపులు, మార్పులకు సంబంధించి బూత్ కన్వీనర్లు బూత్ లెవెల్ అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. బూత్‌లు వారి పార్టీ తరఫున చేపట్టనున్న కార్యక్రమాలను ఆయన వివరించారు. సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జి గోపాలం, ఈదల సత్తిబాబు, ముత్యాల బాబ్జి, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

సర్పంచుల అరెస్ట్ దురదృష్టకరం

విశాలాంధ్ర - అంబాజీపేట : తిరుపతి నుండి తిరుమల వెళ్ళే మెట్ల మార్గం దగ్గర గ్రామాల అభివృద్ధికై సర్పంచుల సమర శంఖారావం పేరిట తమ డిమాండ్‌ల సాధన కై చేపట్టిన కార్యక్రమాన్ని నిలుపుదల చేసి సర్పంచులను అరెస్ట్ చేయడం దురదృష్టకరమని మండల సర్పంచుల సమైక్య కార్యదర్శి మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు ఖండించారు. ప్రభుత్వం అరెస్ట్ చేసిన సర్పంచులను వెంటనే విడుదల చెయ్యాలని మా 12 డిమాండ్లు వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేసి వివిధ ఆందోళన కార్యక్రమాలు పడతామని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ముంపునకు గురైన ప్రాంతాల్లో రోడ్లు అభివృద్ధి

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పట్నంలోని 5,6 మున్సిపల్ వార్డుల పరిధిలోని సూర్య నారాయణపేట ప్రధాన రహదారి కొద్దిపాటి వర్షానికి మీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో విన్నవించారు. సాధారణ నిధుల నుండి పది లక్షలు, గడపగడపకు మన ప్రభుత్వం నిధులకు సంబంధించిన 12 లక్షలతో రహదారి నిర్మాణానికి మంగళవారం చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి సత్యనారాయణ చేతులమీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు సంసాని బుల్లినాని, కౌన్సిలర్లు మట్టపర్తి నాగేంద్ర పిండి అమరావతి, బొర్రా వెంకటేశ్వరరావు, విత్తనాల మూర్తి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - అనపర్తి : ఎంతో ప్రతిష్టాత్మకమైన, 300 ఏళ్ళ చరిత్ర కలిగిన బిక్కవోలు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దర్శనానికి మంగళవారం తెల్లవారుజామునుండే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని క్యూలో దర్శనానికి బారులు తీరారు. ఈ సందర్భంగా కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

మాట్లాడుతూ ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదని సంతానం లేని స్త్రీలకు సంతాన ప్రాప్తి లభిస్తుందనే ప్రగాఢ నమ్మకమని దీనికోసం భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. షష్ఠి మహోత్సవం పురస్కరించుకొని మహేంద్రవాడ శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పొలమూరు, దుప్పలపూడి, కుతుకులూరు, రామవరం, అనపర్తి వీర్రాజు మామిడి, ధరణికోట, పాత ఊరు ప్రాచీన శివాలయంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలన్నింటికీ దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఎమ్మెల్యేతో పాటు దర్శించుకున్న వారిలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), రంగంపేట పార్టీ మండల ఇన్‌చార్జి నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణా రెడ్డి, జడ్పిటిసి రొంగాల పద్మావతి, ఏఎంసీ చైర్మన్ జంగా వీర వెంకట సుబ్బారెడ్డి, మల్లిడి జయప్రద గంగరాజు, తేతలి వెంకటరెడ్డి, సబ్బెళ్ళ సత్తిరెడ్డి, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు అభినందనలు

విశాలాంధ్ర - కాకినాడ : రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదులో కాకినాడ జిల్లా అత్యుత్తమ ప్రతిభ సాధించడంపట్ల జిల్లా కలెక్టర్ కృతికాశుక్లాను ఏపీ ఎన్జీవోసంఘం నాయకులు పుష్ప గుచ్ఛం అందచేసి అభినందనలు తెలిపారు. మంగళవారం కలెక్టర్ శుక్లాను ఆమె ఛాంబర్‌లో కలిసి రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదులో ప్రతిభచూపి గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ చేతులమీదుగా అవార్డు అందుకోవడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లాను అభివృద్ధిపథంలో మరింత ముందుకు తీసుకెళ్లడంలో తాము భాగస్వాములవుతామని కలెక్టర్‌కు ఎన్జీవో నాయకులు తెలిపారు. కలెక్టర్‌ను కలిసినవారిలో ఏపీ ఎన్జీవోసంఘం జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహనరావు, కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చంద్రరావు, ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి వై.పద్మమీనాక్షి, కాకినాడ నగరాధ్యక్షుడు షేక్ అజీజ్, కార్యదర్శి సత్తిరాజు, అమరావతి జేఏసీ నాయకులు పితాని త్రినాధరావు, దుర్గాప్రసాద్ తదితరులున్నారు.

గ్రామాల అభివృద్ధికి సమన్వయం అవసరం

- జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

విశాలాంధ్ర - కిర్లంపూడి : గ్రామాల అభివృద్ధికి సమన్వయం ఎంతో అవసరమని, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి, కృషి చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తన వంతు చేస్తానని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాల్లో ఎంపిపి తోట రవి అధ్యక్షతన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు ఆయా శాఖల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు ఎంపిటిసి బండారు ప్రసాద్, రాయుడు బాబురావు, గణేశుల లక్ష్మణరావు, అల్లు శివరామకృష్ణ తోట అయ్యన్న, కాళ్ళ దొంగబాబు, మహేంద్రాడ శ్రీలత, సాదే కుమారి, తదితరులు విద్యుత్ స్తంభాలు, పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమావేశం దృష్టికి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధికి పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. గ్రామాల్లో స్థానిక నాయకులు మధ్య చిన్న చిన్న పొరపొచ్చాలుంటే ఎవరికి వారు తగ్గి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కిర్లం సొసైటీ అధ్యక్షుడు చదలవాడ బాబి, వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి, జనపరెడ్డి బాబు, బీసీ కార్పొరేషన్‌ల డైరెక్టర్లు బిళ్ళకుర్తి నాగమణి, మొల్లేటి సరస్వతి, ఎంపిడిఓ బి. సతీష్ బాబు, తహసీల్దార్ కెవి మాధవరావు, ఎపిఒ చిరంజీవి రావు, ఎపిఎం వి. శ్రీనివాస్, పలువురు మండల స్థాయి అధికారులు, పలు గ్రామాల స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా పలు గ్రామాల్లో షష్టి ఉత్సవాలు

విశాలాంధ్ర - కిర్లంపూడి : కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం కృష్ణవరం, చిల్లంగి, రామచంద్రాపురం, గ్రామాలలో షష్ఠి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కృష్ణవరం గ్రామంలో వేంచేసియున్న సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, భూపాలపట్నం ప్రసాద్, దోమాల గంగాధర్, గొరకపూడి వెంకట్రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గొరకపూడి గోపినాథ్, గొరకపూడి నాగు, మామిడి కోదండరాముడు, అడబాల వెంకటేశ్వరరావు, ఉంగరాల సత్యన్నారాయణ పాల్గొన్నారు. చిల్లంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి మహోత్సవాలు మంగళవారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కింతాడ సన్యాసిరావు ఆధ్వర్యంలో మంగళవారం కన్నులపండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూలవిరాట్‌కు సంకల్ప పూజ గణపతిపూజ, శ్రీ పంచామృతాభిషేకం నీరాజన మంత్ర పుష్పములు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి చిల్లంగి, కిల్లంపూడి జగపతినగరం గ్రామాల నుండే కాకుండా చుట్టుపక్కగ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి ఆంధ్రా ఫలణిగా పేరుగాంచిన శ్రీ బాలసుబ్రమణ్యస్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కిర్లంపూడి అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత, శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయ అభివృద్ధి ప్రదాత సేనాపతి కన్నబాబు సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకోవడమే కాకుండా ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవం

విశాలాంధ్ర - సీతానగరం : రంగ రంగ వైభవంగా సుబ్రమణ్య షష్ఠి మహోత్సవం. మండలంలో ముగ్గళ్ళ గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వల్లీ దేవసేనా సుబ్రమణ్య స్వామి షష్ఠి మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ సోమల శివ విలేకరులతో మాట్లాడుతూ ఉదయం స్వామి వారికి పూజలు నిర్వహించి రకరకాల పూలతో సుందరంగా స్వామి వారిని, గుడి మండపాన్ని అలంకరించామన్నారు. స్వామి వారి కళ్యాణం మొదలుకొని డిసెంబర్ 2న పుష్పయాగంతో షష్ఠి మహోత్సవం ముగియనున్నారు. దీనికి సహకరించిన కె. శ్రీరామచంద్రమూర్తి, చైర్మెన్ రుద్రం వెంకటరమణ, ధర్మకర్తలు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గత సంవత్సరం జరిగిన అల్లర్లు పునరావృతం కాకుండా డిఎస్‌పి, సిఐ, ఎస్‌ఐ పర్యవేక్షణలో పటిష్ఠ బందోబస్తుతో పాటు ఎక్కడి అక్కడ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఏవోబీలో వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -చింతూరు : ఈ ఏడాది డిసెంబర్ రెండో తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకూ ఏవోబీ జోన్ వ్యాప్తంగా జరుగుతున్న పిఎల్ఓ 22వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఆంధ్రా, ఒడిస్సా బోర్డర్ మావోయిస్టు పార్టీ కార్యదర్శి గణేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనను మీడియాకు విడుదల చేశారు. "ప్రజాసైన్యం లేకుండా ప్రజలకు ఉండేదేమిలేదు" అని మావో అన్నారని, దోపిడీవర్గాల చేతుల్లో ఉన్న అధికారాన్ని పీడిత ప్రజలు హస్తగతం చేసుకునే లక్ష్యంతో మావోయిస్టు పార్టీ నాయకత్వంలో ఏర్పడిన వీర పీఎల్ఏకు రాబోయే డిసెంబర్ 2కు 22 సంవత్సరాలు పూర్తికావస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా డిసెంబర్ 2 నుంచి పీఎల్ఏ 22వ వార్షికోత్సవాలను ఏఓబీ జోన్ వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విప్లవోత్సాహంతో జరుపుకోవాలన్నారు. ప్రజాయుద్ధ నిర్మూలనకు శత్రువు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతుక 'సమాధాన్' దాడిని తిప్పికొట్టాలని, వర్గపోరాటాన్నీ-గెరిల్లాయుద్ధాన్ని అభివృద్ధి చేస్తూ, ఏఓబీ విప్లవోద్యమాన్ని పురోగమింపజేయాలని పిలుపునిచ్చారు. పార్టీని, కంటికిరెప్పలా కాపాడుకుందామని, వర్గపోరాటాన్ని తీవ్రతరం చేస్తూ, ప్రజాయుద్ధాన్ని అభివృద్ధి చేద్దామని, స్వీయాత్మక శక్తులను రక్షించుకుంటూ పీఎల్జీఏ లోకి యువతీ యువకులను రిక్రూట్ చేద్దామని, శత్రువు కొనసాగిస్తున్న విప్లవ ప్రతీఘాతుక 'సమాధాన్' దాడిని ఓడిద్దామని గణేష్ పిలుపునిచ్చారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న జ్యోతుల నెహ్రూ

విశాలాంధ్ర-దేవీపట్నం: మండలంలోని ఇందుకూరు పంచాయతీ పెద్ద భీంపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని జగ్గంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మంగళవారం సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి కాక సుదూర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి శివ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పెద్ద భీంపల్లి గ్రామంలో ఉత్సవాలకు ఇసుక వేస్తే రాలనంతగా భక్తులు హాజరయ్యారు. రెవెన్యూ పోలీసు అధికారులు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నారు.

వైభవంగా షష్ఠి మహోత్సవం

విశాలాంధ్ర - రాజానగరం : నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలో సంతాన సుబ్రహ్మణ్యస్వామిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సంతాన సుబ్రహ్మణ్యం స్వామి వారి 96వ షష్ఠి మహోత్సవ వేడుకల్ని ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేకువ జాము నుండే భక్తులు ఆలయానికి పోటెత్తారు. దీనిలో భాగంగా అర్చకులు కొడమంచిలి శ్రీను,కొడమంచిలి బాబీ,శివ,బావనిబట్ల శ్రీకాంత్,రామ శాస్త్రి అధ్యక్షతన స్వామివారికి,అమ్మవారికి తెల్లవారుజాము నుంచి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. దీంతో భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.షష్ఠి ఉత్సవాలు సందర్భంగా నియోజకవర్గ శాసనసభ్యులు జక్కంపూడి రాజా, మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్, రుడా ఛైర్‌పర్సన్ మెడపాటి షర్మిల ఉన్నత అధికారులు, రాజకీయ ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.

రాజవరం సర్పంచ్‌కు మాతృవియోగం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో రాజవరం గ్రామ సర్పంచ్ జాన మంగ దేవీకి మాతృవియోగం కలిగింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జాన దమయంతి (72) గురువారం రాజవరం గ్రామలో తుదిశ్వాస విడిచారు. జాన దమయంతి మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

బీసీ కమిటీలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలో నియోజకవర్గం సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నియోజవర్గం అధ్యక్షుడు గోంప శివకుమార్ ఆధ్వర్యంలో నియోజవర్గంలో నాలుగు మండలాల బీసీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బీసీలందరూ ఐక్యతగా ఉండి నియోజకవర్గంలో నాలుగు మండలాల్లోని గ్రామాల్లో బిసి కమిటీల ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముచ్చి అప్పలరాజు, కిర్లంపూడి మండలం అధ్యక్షులు నైదాన రఘు, రౌతులపూడి మండలం అధ్యక్షులు గాడి నూకరాజు, ప్రత్తిపాడు మండలం బీసీ నాయకులు పత్రి రమణ, రాజారపు చక్రి, సిహెచ్ రామచంద్రరావు, గాడి మహేష్, దీడ్డీ సత్యనారాయణ, నలమిల్లి నానాజీ, డి కృష్ణ, మోలేటి రాజారావు, అప్పనబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి మహోత్సవాలు

విశాలాంధ్ర - అంబాజీపేట : మండలంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి మహోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. మాచవరం, ఇరుసుమండ, తదితర గ్రామాలలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల వద్ద షష్ఠి మహోత్సవాలు భక్తి, శ్రద్ధలతో జరుపుకున్నారు. మాచవరంలో వేంచేసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని వేలాదిగా భక్తులు దర్శించి పూజలు నిర్వహించారు. అన్ని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల వద్ద అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయాలు వద్ద తెల్లవారుజాము నుండి భక్తులు కోలాహలం నెలకొంది.

షష్ఠి మహోత్సవం

విశాలాంధ్ర - గోపాలపురం : సుబ్రహ్మణ్యం షష్ఠి మహోత్సవాన్ని పురస్కరించుకొని తెదేపా గోపాల పురం నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకటరాజు మండలం లోని దొండపూడి గ్రామంలోని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవానికి ఆలయ కమిటీ తరఫున మద్దాల కాశీ విశ్వనాథ సన్నారి, పోతిరెడ్డి సత్యంబాబు గోపాలపురం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకటరాజును ఆహ్వానించారు.ఆలయ కమిటీ తరఫున మద్దిపాటి వెంకటరాజును పూలమాలవేసి సాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యాల రాయుడు, మండల ఉపాధ్యక్షులు బండారు గన్నిరాజు, సీనియర్ నాయకులు పంది సోమరాజు, పిల్లి కృష్ణ, కేశన సత్తిబాబు, వెల్లంకి జయ శివ సూర్యం, రౌతు సతీష్, గోపాలం, కిలపర్తి రాధాకృష్ణ, సంసాని గంగరాజు, మస్తాన్, మాబూ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

విశాలాంధ్ర - భీమవరం టౌన్ : గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం భీమవరం మండలంలోని కోమటి తిప్ప నార్త్ గ్రామంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గడపగడపకు తిరిగి గత మూడేళ్ల పాలనలో ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిన సంక్షేమ లబ్ధిని వివరించారు. ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడానికి ముఖ్యమంత్రి జగన్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. అన్ని శాఖల అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని, తద్వారా ప్రజలు వివరించిన సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే అవకాశం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జెడ్పీటీసీ సభ్యులు కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరు మా ని ఏడుకొండలు, గ్రామ సర్పంచ్ అల్లూరి శ్రీహరి రాజు, ఎంపీపీ సత్తినేని మోహన్ రావు, నడింపల్లి రామకృష్ణంరాజు, పెనుమత్స సాయి రాజు, ఇరుసుమండ నాగేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

డిసెంబరు 1న బీసీల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: డిసెంబర్ 1వ తేదీ గురువారం జంగారెడ్డిగూడెం శివారు లోని కరాటం వై జంక్షన్ వద్ద ఉన్న దండమూడి వశిష్ట ఏసీ కళ్యాణ మండపంలో ఉదయం గం.9లకు టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్ చంద్ర శేషు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సమావేశం జరగబోయే మండపాన్ని టీడీపీ బీసీ నాయకులు సందర్శించారు. ఈ ఆత్మీయ సమావేశానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి బిసి కులాల నేతలు, బీసీలంతా హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని, రానున్న ఎన్నికల్లో బీసీలకు చేయబోయే కార్యక్రమాలు, డిమాండ్లు తదితర విషయాలపై, బీసీల అభివృద్ధికి తెలుగుదేశం చేస్తున్న కృషి పై అక్కడ చర్చిస్తారని తెలిపారు.ఈకార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, పట్టణ ప్రధానకార్యదర్శి తూటికుంట రాము, మండల బీసీసెల్ అధ్యక్షుడు బూసా సత్యనారాయణ రెడ్డి, పట్టణ బీసీసెల్ అధ్యక్షుడు పకనాటి అంజి, తెలుగుయువత అధ్యక్షుడు కోనేటి చంటి, అధికార ప్రతినిధి గెడ సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

బీసీల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం: జంగారెడ్డిగూడెంలో డిసెంబరు 1వ తేదీన జరిగే బీసీల ఆత్మయ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. వీరభద్ర వరం గ్రామంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం శివారు కరాటం వై జంక్షన్ వద్ద గల దండమూడి రామలక్ష్మి ఏసీ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు బీసీల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలియజేశారు.ఈ ఆత్మీయ సమావేశానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి బీసీలంతా హాజరయ్యి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. రానున్న ఎన్నికల్లో బీసీలకు చేయబోయే మేలు డిమాండ్లు తదితరు విషయాలపై బీసీల అభివృద్ధికి తెలుగుదేశం చేస్తున్న కృషి గురించి సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.

కైకరం గ్రామాలలో షష్ఠి వేడుకలు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరం శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి వేడుకలు శ్రీ నాగమ్మ ఆలయంలో మంగళవారం వైభవంగా ప్రారంభ మయ్యాయి. తెల్లవారుజాము 2:09 గంటలకు స్వామివారి కళ్యాణంతో ఉత్సవాలు ప్రారంభ మయ్యాయి. ఉంగుటూరు జెడ్పిటిసి సభ్యురాలు కొరి పల్లి జయలక్ష్మి శ్రీనివాసరావు దంపతులు కల్యాణంలో పాల్గొన్నారు,. కళ్యాణం అనంతరం భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. రాష్ట్రవ్యాప్త ఖ్యాతి గాంచిన కైకరం షష్ఠి వేడుకలకు ఉభయగోదావరి జిల్లాల నలుమూలల నుండి భక్తులు షష్ఠి ఉత్సవాలకు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తహసీల్దార్ రమణారావు పర్యవేక్షణలో రెవెన్యూ సిబ్బంది, కైకరం గ్రామపంచాయతీ సిబ్బంది సచివాల సిబ్బంది, పుప్పాల గోపి, శానం బాబ్జి , యెగ్గిన వెంకయ్య నాయుడు, తదితరులు పర్యవేక్షించారు. గణవరం సిఐ సుభాష్ ఆధ్వర్యంలో నలుగురు ఎస్సైలు, 94 మంది సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. భక్తుల దర్శనానికి వెళ్ళే క్యూలైన్ల వద్ద గ్రామస్థులు, దాతలు భక్తులకు ఉచితంగా పాలను అందజేసారు.

గుమ్మలూరు లో వైభవంగా షష్ఠి ఉత్సవాలు

విశాలాంధ్ర- పోడూరు : మండలంలోని గుమ్మలూరు లోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త పెన్మెత్స వెంకట నర్సింహా రాజు శకుంతల దంపతులు సోమవారం రాత్రి కళ్యాణం నిర్వహించగా మంగళవారం లక్ష్మీ గణపతి హెూమము సుబ్రమణ్య హెూమము చండీ హెూమము జరిపారు. ఆలయం వద్దకు ఉదయం నుండే గుమ్మలూరు పెనుమదం రావిపాడు వద్దిపర్రు గ్రామాల భక్తులు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఆలయం వద్ద పెద్ద ఎత్తున తీర్థం జరిగింది. మండలంలోని వేడంగి మట్టపర్రు జిన్నూరు గ్రామాలలో సుబ్రమణ్య స్వామి ఆలయాల వద్ద షష్ఠి ఉత్సవాలు వైభవంగా జరిగాయి.

భవిత సెంటర్‌లో దివ్యాంగులకు ప్రతిభా పోటీలు

విశాలాంధ్ర- ముసునూరు: డిసెంబరు 3వ తేదీన జరిగే అంత ర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రమైన మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఫిజియోథెరపిస్టు జి.ప్రశాంతి, ప్రధానోపాధ్యాయులు హెచ్.హాన్నమణీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు, వక్తృత్వం. జికే టేస్టులు నిర్వహించి ,వారిలో ప్రతిభ కనబర్చిన వారికి డిసెంబ రు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున బహుతులు అందచేయనున్నట్టు ఉపాధ్యాయులు డిఎంఎల్‌వి లక్ష్మీనారాయణ, జె.నాగమల్లేశ్వరి తెలిపారు.

ఉద్యోగం కల్పించండి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : బిడ్డను పోగొట్టుకున్న తమకు ఇద్దరిలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబుకు కానుమురి జ్యోతి, శేఖర్ దంపతులు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. పొంగుటూరు గ్రామానికి చెందిన జ్యోతి, శేఖర్ దంపతుల కుమారుడు కనుమూరి చరణ్ తేజ తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతూ ఉండగా పాఠశాల దగ్గరలో ఉన్న చెరువులో పడి మృతి చెంది శవమై తేలిన సంఘటన విధితమే. అనంతరం జరిగిన పరిణామాలలో అప్పటి పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ అంబేద్కర్, ఆర్డిఓ, ద్వారా బిడ్డను పోగొట్టుకున్న దంపతులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పొంగుటూరు గ్రామ సచివాలయం వద్ద ప్రభుత్వ కార్యక్రమానికి హాజరైన ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబుకు జ్యోతి, శేఖర్ దంపతులు వినతి పత్రాన్ని అందజేశారు. వారితో జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ మండలంలో అంగన్వాడి కేంద్రాలలో ఉద్యోగాలకు అవకాశం ఉన్న లేక జిల్లాలో ఖాళీ ఉన్నచోట వెరిఫికేషన్ చేసి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

వీధి బాలల గుర్తింపుపై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర - ఏలూరు : ఎలాంటి ఆధారం లేకుండా వీధుల్లో తిరిగే బాలలు, తల్లిదండ్రులతో పాటు రోడ్డు ప్రక్కన తిరిగే బాలలను గుర్తించి వారి శ్రేయస్సుకు పాటుపడాలని ఇందుకు గ్రామ, మండలస్థాయిలో రిస్క్యూ బృందాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, జిల్లా బాలల సంరక్షణ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వీధిబాలల పరిస్థితులుపై పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి బాలలను, బిక్షాటన చేస్తున్న బాలలను, తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గురిఅవు తున్న బాలలను గుర్తించి ప్రత్యేక హెూమ్ లో ఉంచాలన్నారు. వారి విద్య కొనసాగింపుకు, వారికి అవసరమైన ఆధార్ తదితర మౌలిక సౌకర్యాలను కల్పించాలన్నారు. బాలల మెరుగైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ సామాజికి బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్రత్యేకించి ఫోక్సో బాల్య వివాహాలు, ఇతర కారణాలతో రిస్క్యూ చేసిన బాధిత బాలికలకు పునరావాసం కల్పించేందుకు అవసరమైన నియమాలను రూపొందించి ప్రత్యేక హెూమ్ నిర్వహిం చేందుకు ప్రతిపాధనలు తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి కె.ఎ.వి.ఎల్ పద్మావతి, జిల్లా విద్యాశాఖా ధికారి ఆర్.ఎస్. గంగాభవాని, డిఎంఅండ్ హెచ్ ఓ డా. బి. రవి, సోషల్ వెల్ఫేర్ జెడి ఎస్. మధుసూధనరావు, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ బి. రిబ్కారాణి, అడిషనల్ మున్సిపల్ కమీషనరు సిహెచ్ బాపిరాజు, కార్మికశాఖ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జి. వెంకట రమణ, డిసిపిఓ డా. సిహెచ్ సూర్యచక్రవేణి, జిల్లా ప్రొబిషన్ ఆఫీసరు జె. సత్యవతి, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ ఇమ్మానియేల్, రైల్వే ఎఎస్ఐ పి. సైమన్, ఎస్పీ కార్యాలయం ఎస్ఐ ఎస్. రామానాయుడు, ఇన్‌చార్జి డిసిహెచ్ డాక్టర్ పి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి రాగానే పోలవరం పూర్తి చేస్తాం

- మాజీ మంత్రి దేవినేని ఉమ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని మాజీమంత్రి దేవినేని ఉమ తెలిపారు స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ వద్ద మంగళవారం టిడిపి మండల ఉపాధ్యక్షులు నిమ్మగడ్డ రవీంద్రనాథ్ అధ్యక్షతన కొయ్యలగూడెం మండల నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దేవినేని ఉమ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రభుత్వం ద్వారా అందజేసే వివిధ పత్రాలపై ఆయన ఫోటో ముద్రించడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వాటిని పరిష్కరించకుండా తమ సొంత పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ బొరగం శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిట లాడిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలు

విశాలాంధ్ర - కలిదిండి: సుబ్రహ్మణ్యేశ్వర షష్టి పురస్కరించుకొని స్వామి వారి ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. మంగళ వారం మండలంలోని వెంకటాపురం, కాళ్ళ పాలెం,కోరుకొల్లు, పెదలంక గ్రామం లోని కొలువై ఉన్న శ్రీ పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి, శ్రీ వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షిక షష్ఠ మహెూత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారు జామునుంచే భక్తులు స్వామివారి పుట్ట వద్దకు చేరుకొని పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి,కోడిగుడ్లు వేసి పసుపు కుంకాలతో పూజలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు భక్తులకి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. పెద్ద లంక లో ఆలయ చైర్మన్ బనాల. సత్యనారాయణ, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ ప్రాంగణంలో పోకల తాతారావు కుమారుడు శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. వెంకటాపురంలో సర్పంచ్ గూడవల్లి శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.యం పి పి ఉమ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బనాల. బ్రహ్మాజీ, సర్పంచ్ మోకా. లక్ష్మి, వైస్ ఎంపీపీలు స్వామివారిని దర్శించుకున్నారు.

ఏఎన్ఎంకు రూ.10వేల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కొయ్యలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో బోడిగూడెం సచివాలయంలో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న పి.దుర్గా ప్రశాంతి ఎప్పటిలాగానే విధులకు హాజరవుతుండగా మార్గమధ్యలో తన స్కూటీని లారీ ఢీ కొనడంతో తన రెండు కాళ్లు నుజ్జు నుజ్జు కావడంతో కొయ్యలగూడెం లో ప్రైవేటు ఆసుపత్రిలోని ఆమె రెండు కాళ్ళను తొలగించిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న నల్లజర్ల మండలం చీపురుగూడెం గ్రామానికి చెందిన ప్రొఫెసర్ వసంతాడ ఆనంద స్వరూ తన మిత్రులతో కలసి దుర్గా ప్రశాంతిని పరామర్శించి ఆమెకు రూ10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జొన్నకూటి ప్రమోద్ కుమార్, రాచర్ల అబ్బులు, పి. ఆశ ప్రవీణ్ పాల్గొన్నారు.

ఓటు హక్కు పై అవగాహన

విశాలాంధ్ర - భీమడోలు : స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా భీమడోలు గ్రామంలోని శ్రీవెంకటేశ్వర కళాశాలలో అర్హులైన విద్యార్థులకు ఓటు హక్కు పొందవలసిందిగా ప్రోత్సహిస్తూ, విద్యార్థుల వద్ద నుంచి ఫారం 6 లను తహశీల్దార్ జాన్ రాజు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘు వన్, ఆర్ఐ కిరణ్ కుమారి, కాలేజీ ప్రిన్సిపాల్ రాము, తదితరులు పాల్గొన్నారు.

ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమానికి ప్రతి కార్యకర్త తరలిరావాలి

విశాలాంధ్ర- నూజివీడు టౌన్ : జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో తిరోగమనంలో ప్రయాణిస్తున్న నేపథ్యంలో టిడిపి చేపట్టిన ఇదేమి కర్మ రాష్ట్రానికి ప్రారంభ కార్యక్రమం ఏలూరు జిల్లా , విజయరాయి గ్రామంలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు బుధవారం ప్రారంభిస్తున్నందున నూజివీడు నియోజకవర్గం నుండి ప్రతి టిడిపి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి సీనియర్ నాయకులు కాపా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాపా మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రాభివృద్ధి 30 ఏళ్ళ వెనక్కు వెళ్లిపోయిందన్నారు. కార్మికులు పనులు లేక వలసల పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.

తలుపు తట్టి.. వైద్యం

విశాలాంధ్ర - పెనుమంట్ర : మార్టేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గ్రామాల్లోని ఇళ్ల వద్దకు డాక్టర్లు నేరుగా వెళ్లి తలుపు తట్టి నాడిపట్టి వైద్యం అందిస్తున్నామని డాక్టర్ కె. కార్తీక్ అన్నారు. ఈ విధానం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేరువ అవుతాయని తెలిపారు. మంగళవారం మార్టేరు సచివాలయం - 2 పరిధిలోని శివరావుపేట లో క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో జనరల్ ఓపి, గర్భిణీ స్త్రీ సేవలు, బాలింతలు సేవలు, కౌమార దశ బాలికలు సేవలు, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అంగన్వాడి సెంటర్ లోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు చికిత్సలు చేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని చికిత్స అందించి తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. డాక్టర్ చావీర్, 104 అధికరణ డాక్టర్ గుడిమెట్ల అనూష ,ఎఎన్ఎం బి. సుజాత,ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన మురళీధరన్

విశాలాంధ్ర - భీమవరం : కేంద్ర విదేశీ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, ప్రవాస్ యోజన ఏపీ పరిశీలకులు మురళీధరన్ మంగళవారం భీమవరం పట్టణంలో కేంద్ర నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.తొలుత భీమవరం చేరుకున్న కేంద్రమంత్రి పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంలో ఇన్ ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి దాసిరాజు, విశాఖపట్నం అసిస్టెంట్ పాస్ పోర్ట్ అధికారి భాస్కరరావు, గ్రాంటింగ్ అధికారి ఫణి కుమార్ లు కేంద్రమంత్రికి స్వాగతం పలికారు. ప్రజలకు అందిస్తున్న సేవలపై కేంద్ర మంత్రి ఆరా తీశారు. స్థానికంగా కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసినటువంటి రైల్వే డబ్లింగ్ అండర్ పాస్ పనులను, రైల్వే క్వార్టర్స్ ను పరిశీలించారు. భీమవరం పట్టణంలోని గునుపూడి 11, 12 వార్డులలో కేంద్ర ప్రభుత్వ సాయంతో నిర్మించిన టిడ్కో ఇళ్లను కేంద్రమంత్రి మురళీధరన్ జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తో కలిసి పరిశీలించారు. టిడ్కో గృహ లబ్ధిదారులతో ముఖా ముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ పి యు.రవి ప్రకాష్, ఇన్చార్జి డిఆర్ఓ దాసిరాజు, టిడ్కో ఈఈ ఎం.యస్. స్వామి నాయుడు, మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, తహసీల్దార్ రవికుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డీఏ బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర - గోపాలపురం : ఉపాధ్యాయులు వృత్తితో పాటు, సంఘ కార్యక్రమాలలో బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ శాఖ గౌరవ అధ్యక్షుడు శంకరుడు తెలిపారు. మంగళవారం స్థానిక జేబీ స్కూల్ ఆవరణలో గోపాలపురం ఉపాధ్యాయ యూటీఎఫ్ మండల శాఖ ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా గౌరవాధ్యక్షుడు, శంకరుడు, యేసు బాబు కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శంకరుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన డిఏ బకాయిలను చెల్లించాలని పిఎఫ్, ఇన్సూరెన్స్ బకాయిలను త్వరలో పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం యుటిఎఫ్ గోపాలపురం మండల శాఖ గౌరవ అధ్యక్షుడిగా జి.వెంకటేశ్వరరావు అధ్యక్షులుగా జి.రవి, ప్రధాన కార్యదర్శిగా ఎ. జానుబాబు, ఉపాధ్యక్షులుగా ఎం.నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షులు కె .ఝాన్సీరాణి, కోశాధికారి సీహెచ్.సూర్యచంద్రం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఘనంగా షష్టి మహెూత్సవం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : కపిలేశ్వరపురం మండలం సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లాలోని, కపిలేశ్వరపురం మండలం అంగర లో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సర్వాంగ సుందరంగా షష్ఠి ఉత్సవాలకు సిద్ధమైంది, కపిలేశ్వరపురం గోదావరి చెంతన ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అంగరలో భక్తుల తాకిడితో రద్దీగా మారింది. సుబ్రహ్మణ్య షష్ఠి రోజున స్వామివారిని దర్శించుకుంటే సర్వాభిష్టాలు నెరవేరుతాయని భక్తులు నమ్ముతారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతు 28/11 /22 నుండి 3/12/22 వరకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. షష్ఠి రోజున కను విందు చేసే బాణసంచా కార్యక్రమం ఉంటుందని భక్తులు అందరూ తప్పకుండా వీక్షించాలని కోరారు..ఈ మహెూత్సవాలకు అంగర పోలీస్ స్టేషన్ వారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు.

ఘనంగా షష్టి మహెూత్సవం

విశాలాంధ్ర-ఏలేశ్వరం : శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి వారి షష్టి మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఏలేశ్వరం సాయిబాబా మెట్టపై వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయంలో సోమవారం రాత్రి స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని నిర్వహించి మంగళవారం ఉదయం నాలుగు గంటల నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఆలయ అర్చకులైన బలూరి సాయి సుబ్రహ్మణ్య శర్మ, చంద్రమౌళి కుమారస్వాములు నిర్వహించారు. దీంతో మెట్ట పూర్తిగా భక్తులతో నిండిపోయింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సాయి శర్మ మాట్లాడుతూ షష్టి రోజున సోమవారం దర్శించుకుంటే సకల దోషాలు హరించిపోతాయని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అవసాకార్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

షష్టి వేడుకలు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా తాళ్ళపూడి మండలం లోని పలు గ్రామాల్లో షష్టి వేడుకలు మంగళ వారం ఘనం గా జరిగాయి భక్తులు ఉదయం నుండే ఆలయాలను దర్శించుకున్నారు. పెద్దేవం లో చెరువు సెంటర్లో గల సుబ్రహమణ్యేశ్వర స్వామి ఆలయం లో ప్రతేక పూజలు చేశారు. గెడ్డం కుటుంబీకులు స్వామి కి వెండి తాపడాన్ని బహుకరించారు. తాళ్ళపూడి లోని బస్టాండ్ వద్ద ఆలయం లో సోమవారం రాత్రి స్వామి వారికి కళ్యాణం జరిపి మంగళ వారం ఉత్సవాన్ని నిర్వహించారు. ప్రక్కిలంక గ్రామం లో అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో గల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం లో, వేగేశ్వరపురం శివాలయం వద్దగల సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో కళ్యాణ ఉత్సవాన్ని నిర్వహించారు.

పొలిమేరు శ్రీ వల్లి నాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్టి మహెూత్సవములు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామ శివారున పోలవరం కాలువ గట్టు ప్రక్కన వేంచేసియున్న పొలిమేరు శ్రీ వల్లి నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి మహెూత్సవములు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఆలయ పురోహితులు చంద్రమౌళి సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అభిషేకములు నిర్వహించారు. అనంతరం గండేపల్లి శ్రీ విద్ వరేణ్య ఆశ్రమ గురువు ప్రసాద్ గురువుచే హెూమములు జరిపించారు. అనంతరం భారీ స్థాయిలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని, స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జెడ్‌పిహెచ్ స్కూల్ సందర్శన

విశాలాంధ్ర - కరప : తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ కరప జిల్లా పరిషత్ హైస్కూల్‌ను మంగళవారం సందర్శించారు. తెలుగు బోధించే ఉపాధ్యాయుని సస్పెండ్ చేయడం ఉపాధ్యాయ సంఘాలు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని యుటిఎఫ్ నాయకులుతెలిపారు. ఈ విషయమై వచ్చిన ఆయన మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లీలా మనోహర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుని తప్పు లేకపోయినప్పటికీ, తల్లిదండ్రులు ఫిర్యాదు చేయకపోయినా ఉపాధ్యాయుని సస్పెండ్ చేయడం జరిగిందని దీనివలన ఆ సబ్జెక్టులో విద్యార్థులు వెనకబడి పోతున్నారని తెలపడంతో ఆయన అధికారులు అత్యుత్సాహంగా కనబడుతుందని, వెంటనే సస్పెండ్ ఎత్తివేసేలా ఉపాధ్యాయుని విధుల్లోకి తీసుకునేలా కలెక్టర్‌తో చర్చిస్తామని ఎమ్మెల్సీ షాబ్జీ తెలిపారు.

సుబ్రహ్మణ్యం షష్ఠి సందర్భంగా భక్తుల తాకిడి

విశాలాంధ్ర - దేవరపల్లి : సుబ్రహ్మణ్య షష్టి మహెూత్సవం దేవరపల్లిలో గల శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో భక్తులు బారులు తీరి దైవ దర్శనం చేసుకున్నారు. తెల్లవారు జామున స్వామివారికి మహన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం జరిగింది. తెల్లవారు జామున స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజామున గం.4 నుండి భక్తులు బారులు తీరి దైవ దర్శనం చేసుకున్నారు. దాదాపు కిలోమీటర్ దూరం వరకు భక్తులు బారులు తీరి నిలబడ్డారు. దైవదర్శనానికి సుమారు రెండు గంటల సమయం పట్టింది. ఆలయ అర్చకులు అఖండ వంశీకృష్ణమూర్తి స్వామివారి అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. దేవరపల్లి మండలంలో దుద్దుకూరు, గౌరీపట్నం, లక్ష్మీపురం, ఎర్నగూడెం, యాదవోలు, చిన్నాయిగూడెం గ్రామాలలో శివాలయాల వద్ద భక్తులు బారులు తీరి దైవ దర్శనం చేసుకున్నారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ప్రత్యేక వాహనంపై దేవరపల్లి పురవీధులలో స్వామివారిని ఊరేగించారు. మధ్యాహ్నం స్థానిక భక్తులు విష్ణు సహస్రనామ పారాయణ, లలితా పారాయణ, అనంతరం భజన కార్యక్రమం నిర్వహించారు.

వానరాలకు తాగునీటి ఏర్పాట్లు

విశాలాంధ్ర-ఉంగుటూరు: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆరాధ్య దైవం, ఆంజనేయస్వామి వారి రూపాంతరాలైన వానరాలకు త్రాగు నీరు ఏర్పాటు చేశారు. శ్రీ లక్ష్మీనారాయణ ఫౌండేషన్ మంచినీరు ట్యాంకర్ ద్వారా గతంలో ఏర్పాటు చేసిన నీళ్ళ కుండీలలో మంగళవారం త్రాగునీరు సమకూర్చారు. వానరాలకు ఆహారంగా మరమరాలు ఏర్పాటు చేశారు. ఉంగుటూరు మండలం గొల్లగూడెం నుండి ద్వారకాతిరుమల మండలం జి. కొత్తపల్లి వరకు ప్రధాన రహదారి ఇరువైపులా మూగ జీవాలకు,వానరాలకు దప్పిక తీర్చేందుకు శ్రీ లక్ష్మీనారాయణ ఫౌండేషన్ లారీ ట్యాంకర్ ద్వారా జనసేన పార్టీ ఉంగుటూరు నియోజకవర్గం ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజు తాగునీరు సరఫరా చేపట్టారు.

ఇదేమి కర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర -కైకలూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి పర్యటన నిమిత్తం చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకట రమణ కోరారు. ఈ నెల 30 న ఏలూరు జిల్లాలో నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయడానికి కలపర్రు టోల్ గేట్ స్వాగతం పలకడానికి కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆటపాక నుండి ఉదయం 7 గంటలకు తెలుగుదేశంపార్టీనాయకులు ,కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఒక ప్రకటన లో తెలిపారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - పెంటపాడు : వల్లూరుపల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ మురళి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఏ విధంగా కొనుగోలు చేస్తున్నారో వివరాలు పరిశీలించారు. ఎంతమంది ధాన్యం కొనుగోలు చేశారు. ఎంతమందికి పేమెంట్లు జరిగియి, ఏ రేటుకు ధాన్యం కొనుగోలు చేశారు తదితర వివరాలను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. ఆర్బీకేకు వచ్చిన రైతులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడి పంట వివరాలు, ఎన్ని ఎకరాలలో పంట వేశారు, ఎప్పుడు కోతకోసారు, ఎప్పుడు ఇక్కడికి ధాన్యం తెచ్చారు,ఎంత దిగుబడి వచ్చింది తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది , రైతులు తదితరులు పాల్గొన్నారు.